:: " శ్రీమద్భగవద్గీత " - కార్యక్రమ ముగింపులో ... :: (21.09.2020)

పల్లవి : పిలువరే కృష్ణుని పేరుకొని యింతటాను
పొలసి యారగించే పొద్దాయనిపుడు ॥పిలువరే॥

చరణం : వెన్నలారగించ బోయి వీదులలో దిరిగీనో
యెన్నరాని యమునలో యీదులాడీనో
సన్నల సాందీపనితో చదువగ బోయినాడో
చిన్నవాడాకలి గొనె చెలులాల యిపుడు ॥పిలువరే॥

చరణం : మగువల కాగిళ్ల మఱచి నిద్దిరించీనో
సొగిసి యావుల గాచే చోట నున్నాడో
యెగువ నుట్లకెక్కి యింతులకు జిక్కినాడో
సగము వేడి కూరలు చల్లనాయ నిపుడు ॥పిలువరే॥

చరణం : చెంది నెమలి చుంగుల సింగారించుకొనీనో
ఇందునే దేవరవలె ఇంటనున్నాడో
అందపు శ్రీవేంకటేశుడాడివచ్చె నిదెవీడె
విందుల మా పొత్తుకు రా వేళాయ నిపుడు ॥పిలువరే॥

- - -